సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

# ప్రజల అస్త్రం

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 318 పేజీలు: 6 శనివారం 5-4-2025 వెల: 5/రూ -



**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.


ఎడిటర్. 89193 45606


## 'ఆమె రాజకీయాలు కాంగ్రెస్ కోసమా?, బాబు కోసమా?'



తాడేపల్లి: వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో మైనార్టీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీడీపీలు తీరని ద్రోహం చేశాయని మండిపడ్డారు వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి శైలజానాథ్. వక్ఫ్ బిల్లు అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు పీసీసీ అధ్యక్షురాలిగా ఉ?న్న వైఎస్ షర్మిలతో్ట్లాడిస్తున్నారన్నారు. ఒక అంశాన్ని డైవర్ట్ చేయడానికి మరొక అంశాన్ని పైకి తేవడం చంద్రబాబుకి అలవాటని ధ్వజమెత్తారు. చంద్రబాబు రాజకీయాల్లో ఎప్పుడు కష్టాల్లో ఉన్నా, డైవర్షన్ చేయడానికి షర్మిలను ఉపయోగించుకుంటున్నారన్నారు. వైఎస్ జగన్ లక్ష్యంగా చంద్రబాబు చేస్తున్న రాజకీయాల్లో ఆమె ఒక భాగంగా మారారన్నారు.

2లో



## పార్లమెంట్ నిరవధిక వాయిదా

సోనియా గాంధీ వ్యాఖ్యలపై చివరి రోజు బీజేపీ నిరసన

క్షమాపణ చెప్పాలని డిమాండ్

సోనియా వ్యాఖ్యలు దురదృష్టకరమన్న ఓం బిర్లా

2లో

## రేవంత్ బుల్డోజర్ పాలనపై మౌనం ఎందుకు?

- మీరు చెప్పే నీతి సూత్రాలు మీ సీఎం తుంగలో తొక్కుతున్నారు
- రాహుల్‌గాంధీకి బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు బహిరంగ లేఖ



హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బోధిస్తున్న నీతి సూత్రాలను తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుంగలో తొక్కుతున్నారని బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓ వైపు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతుండగా, రేవంత్ తన అనాలోచిత చర్యలతో రాజ్యాంగాన్ని

2లో

## అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి

- 100 నుంచి 300 పడకలతో ఏర్పాటు పీపీపీ పద్ధతిలో నిర్మాణానికి చర్యలు
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి
- కొత్తగా 13 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లు ఆరోగ్య శాఖపై సమీక్షలో చంద్రబాబు



అమరావతి, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ 100 నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్య శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయన్నారు. మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని సూచించారు. ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలన్నారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. విద్య, వైద్య రంగాలు తమ ప్రాధామ్యాలని, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని

- మిగతా 2వ పేజీలో



## వర్సిటీలు విద్యార్థుల కేంద్రంగానే ఉండాలి

- వైస్ చాన్స్‌లర్లతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- కాలం చెల్లిన వారికి పునరావాసం కల్పించేందుకు కాదు..
- డిమాండ్ ఉన్న కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి
- అలాంటి కోర్సులు బోధించని ప్రొఫెసర్లను పరిపాలన బాధ్యతలకు పంపండి
- గ్రామీణ విద్యార్థులకు సరైన భవిష్యత్తు కల్పించేలా బోధన ఉండాలన్న సీఎం
- అవసరమైన నిధులు, నియామకాలపై నివేదిక అందజేయాలని సూచన
- విద్యాశాఖపై కూడా సీఎం సమీక్ష

హైదరాబాద్: విశ్వవిద్యాలయాలు కొందరు ప్రొఫెసర్లకు పునరావాస కేంద్రాలుగా మారా యని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. వర్సిటీలను అలా చేయొద్దని సూచించారు. యూనివర్సిటీలన్నీ విద్యార్థులు కేంద్రంగా పని చేయాలే తప్ప.. కాలం చెల్లిన వారికి పునరావాసం కల్పించేందుకు కాదని స్పష్టం చేశారు. గతంలో నియమించిన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఇంకా ఉన్నారనే భావనతో పలు విశ్వ విద్యాలయాల్లో పెద్దగా ప్రాధాన్యం లేని కోర్సులను ఇప్పటికీ బోధిస్తున్నారని, వాటిని రద్దు చేసి నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కోర్సులు ఉండాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. శుక్రవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నత విద్యపై రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల వైస్‌చాన్స్‌లర్లతో సమీక్ష అనంతరం ఆయన మాట్లాడారు.

- మిగతా 2వ పేజీలో




2లో

## 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్

స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించిన మంత్రి అనగాని

26 జిల్లా ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులోకి

స్లాట్ లేకపోతే... సాయంత్ర 5 గంటలు తరువాతే అవకాశం

2 నెలల్లో రాజముద్రతో రైతుకు పాసు పుస్తకాలు: సత్యప్రసాద్

ఫేస్, పేపర్, క్యాష్ లెస్ రిజిస్ట్రేషన్లే లక్ష్యం: సిసోడియా

## 'బిమ్‌స్టెక్'ను బలోపేతం చేద్దాం

బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రతకు భరోసా ఇవ్వాలి

ప్రజాస్వామ్య, సుస్థిర, సమ్మిళిత, శాంతియుత

బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతు ఉంటుంది

అక్రమ చొరబాట్లను అడ్డుకోవాలి: ప్రధాని మోదీ

షేక్ హసీనా అప్పగింతపై చర్చించిన యూనస్

21 సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించిన మోదీ

స్థానిక కరెన్సీలో వాణిజ్యానికి ప్రోత్సాహం

మోదీ 21 సూత్రాల ప్రణాళిక ప్రతిపాదన

బ్యాంకాక్, ఏప్రిల్ 4: బిమ్‌స్టెక్ దేశాల చెల్లింపు వ్యవస్థలతో భారత యూపీఐని అనుసంధానించాలని ప్రధాని మోదీప్రతిపాదించారు. దీనిద్వారా సభ్య దేశాల మధ్య పర్యాటకాభివృద్ధితో పాటు వాణిజ్యం, పరిశ్రామిక రంగాలకు విస్తృత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. బ్యాంకాక్‌లో

2లో



## అధికారం కోసం అడ్డదారులాడు

మోదీ సర్కారు ఎన్ని ప్రభుత్వాలను కూల్చిందో తెలుసు

బీజేపీ అసలు స్వరూపాన్ని జనం అర్థం చేసుకుంటున్నారు

ఎర్రవల్లిలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్: ప్రజలు మెచ్చి అధికారం ఇవ్వాల్సిందే తప్ప..దాని కోసం అడ్డదారులు తొక్కాల్సిన అవసరం తమకు లేదని బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. రాజకీయంగా నైతిక విలువలు పాటిస్తూ ప్రజలతో మమేకమైతే మరో మూడేళ్లలో అధికారం మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ఈ ఏడాది జనవరి 31వ తేదీన ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. వక్ఫ్(సవరణ) బిల్లును ఉద్దేశించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై లోక్‌సభలో శుక్రవారం దుమారం రేగింది. ఈ బిల్లు ముమ్మాటికీ రాజ్యాంగంపై దాడేనని, బిల్లును లోక్‌సభలో బుల్డోజ్ చేశారు అంటూ సోనియా చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సోనియా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ... సోనియా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరం, సభ గౌరవానికి విరుద్ధం అని పేర్కొన్నారు. దీంతో విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమెరికా టారిఫ్‌లపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓంబిర్లా మధ్యాహ్నం 12 గంటల వరకు సభను వాయిదా వేశారు. సభ పునఃప్రారంభమైన తర్వాత స్పీకర్ తన ముగింపు వ్యాఖ్యలను చదివారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో 173 మంది, కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో 169 మంది సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో మొత్తం 16 బిల్లులు ఆమోదించినట్లు, సభ ఉత్పాదకత 118 శాతానికి పెరిగినట్లు ప్రకటించారు. సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు. రాజ్యసభలో రెండో సుదీర్ఘ భేటీ ఈ సెషన్‌లో రాజ్యసభ మొత్తంగా 119 గంటలపాటు పని చేసిందని, ఉత్పాదకత 119 శాతానికి పెరిగిందని ఎగువ సభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ చెప్పారు. సభలో రికార్డు స్థాయిలో 49 మంది సభ్యులు ప్రైవేటు మెంబర్ బిల్లులు ప్రవేశపెట్టారని వివరించారు. వక్ఫ్(సవరణ) బిల్లుపై చర్చ సందర్భంగా రాజ్యసభ గురువారం ఉదయం 11 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 4.02 గంటల వరకు విరామం లేకుండా సుదీర్ఘంగా సమావేశమైందని, ఇదొక రికార్డు అని అన్నారు. పార్లమెంటరీ రికార్డుల ప్రకారం.. రాజ్యసభలో ఇది రెండో సుదీర్ఘ భేటీ. మొదటి సుదీర్ఘ భేటీ 1981 సెప్టెంబర్ 18న జరిగింది. అప్పట్లోసభ మరుసటి రోజు తెల్లవారుజామున 4.43 గంటల వరకు కొనసాగింది. అత్యవసర సేవల నిర్వహణ బిల్లు%–%1981పై రాజ్యసభలో సుదీర్ఘంగా చర్చించారు. ఇదిలా ఉండగా, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను ధ్రువీకరిస్తూ రాజ్యసభలో ఒక తీర్మానాన్ని శుక్రవారం ఆమోదించారు. పార్టీలకు అతీతంగా సభ్యులంతా ఈ తీర్మానానికి ఆమోదం తెలిపారు. మణిపూర్‌లో ఘర్షణకు తెరదించడమే లక్ష్యంగా రెండు ముఖ్యమైన తెగల మధ్య సమావేశం త్వరలో జరగబోతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో వెల్లడించారు. ఢిల్లీలో ఈ భేటీ జరుగుతుందన్నారు.

# వర్సిటీలు విద్యార్థుల కేంద్రంగానే ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

కేకేతో చర్చించండి: ప్రస్తుతం వర్సిటీలకు గ్రామీణ ప్రాంతాల నుంచి, ఆర్థిక స్తోమత లేని కుటుంబాల నుంచే విద్యార్థులు వస్తున్నారని.. వారికి సరైన భవిష్యత్తు కల్పించేలా బోధన ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్థిక స్తోమత ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన వారు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంచుకుని ప్రైవేటు విశ్వ విద్యాలయాల వైపు వెళ్లిపోతున్నారని..వారితో ఎదురయ్యే పోటీని ప్రభుత్వ విశ్వ విద్యాలయాల విద్యార్థులు ఎదుర్కోవాలంటే డిమాండ్ ఉన్న కోర్సులనే బోధించాల్సి ఉందని చెప్పారు. గతంలో నియమితులైన ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అధునాతన, డిమాండ్ ఉన్న బోధనను అందివ్వని పక్షంలో వారికి పాలనపరమైన బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు వీసీలు తమ విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్ల కొరత, భవనాలు, ఇతర వసతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో యూనివర్సిటీలకు అవసరమైన నిధులు కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం హామీ ఇచ్చారు. వీసీలందరూ తమ ఉమ్మడి సమస్యలు, అలాగే యూనివర్సిటీల వారీగా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావుతో సమావేశమై చర్చించాలని సూచించారు. వర్సిటీల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని చెప్పారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టాలని విద్యాశాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావాల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి సమగ్ర విధాన పత్రాన్ని రూపొందించాలని సూచించారు. ఇది ఆచరణకు దగ్గరగా ఉండాలని చెప్పారు. విద్యా రంగాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన నిధులు సమకూరుస్తామని భరోసా ఇచ్చారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో కూడా రేవంత్ సమీక్ష నిర్వహించారు. విద్యారంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోందని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ పాఠశాలలకు కమిటీల ఏర్పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నట్టు తెలిపారు.

### ప్రాథమిక దశే పునాది

ప్రాథమిక దశలో అందే విద్య కీలకమని, విద్యార్థికి పునాది వేసేది ఇదేనని సీఎం తెలిపారు. ప్రాథమిక విద్య బలోపేతం చేస్తే ఉన్నత విద్యలో మరింత రాణిస్తారని అన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ఇప్పటివరకు విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన పలు సంస్కరణలు, విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి, ఆలోచన ధోరణి ఏ విధంగా క్షీణిస్తోందో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోవడంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పరీక్ష (న్యాస్)లో విద్యార్థుల ప్రమాణాలు తగ్గిపోవడం, భాషల్లోనూ బలహీనంగా ఉండటాన్ని సీఎం ప్రస్తావించారు. అధికారుల నుంచి వివరణ కోరారు. అధికారులు దీనిపై ప్రతినెలా ఎందుకు సమీక్షించడం లేదని ప్రశ్నించారు.

# అధికారం కోసం అడ్డదారులొద్దు

(మొదటి పేజీ తరువాయి)

మహాసభ ఏర్పాట్లకు సంబంధించి శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ ముఖ్యనేతలతో జరిగిన ఈ భేటీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాల్గొన్నారు. 'బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలతోపాటు కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను సంప్రదిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. కానీ ప్రజలు ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం లేదు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అడ్డదారిలో ఎన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చి అధికారంలోకి వచ్చారో చాట్ జీపీటీ, గూగుల్‌లో వెతికినా తెలుస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైంది. కొందరు అవగాహన రాహిత్యంతో బీజేపీ మెరుగవుతుందని అనుకుంటున్నారు. కానీ ఆ పార్టీ క్రమంగా బలహీనమవుతోంది. అబద్ధాలను ప్రచారం చేసి ఎక్కువ కాలం అధికారంలో కొనసాగుతానని బీజేపీ భ్రమపడింది. వాపును చూసి బలుపు అనుకున్న బీజేపీ అసలు స్వరూపాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు'అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

### ప్రతిష్టాత్మకంగా జన సమీకరణ

ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు దూరాభారాన్ని దృష్టిలో పెట్టుకుంటూ జన సమీకరణపై దృష్టి పెట్టాలని పార్టీ నేతలను కేసీఆర్ ఆదేశించారు.



సమావేశంలో మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ లు శంభీపూర్ రాజు, నవీన్‌రావు, వాణిదేవి, దా సోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి స్యుదీర్‌రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్‌లతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. మాజీ ఎంపీ జోగినపల్లి సంతోశ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, పార్టీ నేత కల్వకుంట్ల వంశీధర్‌రావు ఎర్రవల్లిలో జరుగుతున్న సమావేశాలను సమన్వయం చేస్తున్నారు.

# 'బిమ్‌స్టెక్'ను బలోపేతం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం నిర్వహించిన 6వ బిమ్‌స్టెక్ సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రపంచ శ్రేయస్సును మరింత మెరుగుపరచడానికి ఈ ఫోరం ఒక ముఖ్యమైన వేదికగా మోదీ అభివర్ణించారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం అత్యవసరమని, దీనికోసం 21 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ప్రతిపాదిస్తున్నానని అన్నారు. దీనిలో భాగంగా బిమ్‌స్టెక్ దేశాలకు చెందిన 300మంది యువతకు భారత్‌లో ఏటా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఐటీ రంగ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకొని ఈ వేదికను సాంకేతికంగా బలోపేతం చేద్దామని మోదీ పిలుపునిచ్చారు. సభ్య దేశాల మధ్య వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి బిమ్‌స్టెక్ చాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటు చేయాలని, వార్షిక వ్యాపార సదస్సులు నిర్వహించడంతో పాటు స్థానిక కరెన్సీలో వాణిజ్యాన్ని ప్రోత్సహించాలని సూచించారు. విపత్తు నిర్వహణ, సహాయ, పునరావాసంలో సహకారం దిశగా బిమ్‌స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. బిమ్‌స్టెక్ పరిధిని, సామర్థ్యాలను విస్తరించాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. సభ్య దేశాలకు మానవ వనరుల శిక్షణ, నానో ఉపగ్రహాల తయారీ, ప్రయోగాలు, రిమోట్ సెన్సింగ్ డేటా వినియోగం కోసం గ్రౌండ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు.

# 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్

అమరావతి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల స్లాట్ బుకింగ్ సేవలను శుక్రవారం సచివాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. స్లాట్ బుకింగ్ అవగాహన కరపత్రాన్ని, పోస్టర్‌ను ఆవిష్కరించారు. 'ప్రజలకు సౌకర్యవంతంగా, సులభతరంగా సేవలు అందించాలనే సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించాం. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ఇందుకోసం ప్రత్యేక మాడ్యూల్‌ను ఏర్పాటు చేశాం. దీంతో వినియోగదారులు తమకు వీలు న్న రోజు, వీలైన సమయాన్ని ఎంచుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. ఈరోజు నుంచి మొత్తం 26 జిల్లా ప్ర ధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. మొత్తం 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ పద్ధతి దశలవారీగా అమలులోకి వస్తుంది. ఇప్పటికే గాంధీనగర్, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేశాం. ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోంది. డాక్యుమెంటు తయారు చేసుకోవడం, దానిని అప్‌లోడ్ చేసుకోవడం, తప్పులు ఉంటే వెరిఫై చేసుకోవడం, చలానా కట్టడం... అన్నీ స్వయంగా ఆన్‌లైన్‌లో వినియోగదారుడే చేసుకోవచ్చు. పై పనులన్నీ పూర్తి చేసుకున్న తరువాత స్లాట్ బుక్ చేసుకుంటే 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. స్లాట్ బుకింగ్ చేసుకోలేక పోయిన వారు సాయంత్రం 5 గంటల తరువాత నేరుగా కార్యాలయానికి వస్తే రిజిస్ట్రేష న్ చేస్తాం. ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక ఫీజు రూ.5,000 తీసుకొని రిజిస్ట్రేషన్ చేస్తాం. ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా 3 రోజులు సెలవులు వచ్చాయి.

# 'ఆమె రాజకీయాలు కాంగ్రెస్ కోసమా?, బాబు కోసమా?'

(మొదటి పేజీ తరువాయి)

'ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా, వారికిచ్చిన మాట తప్పుతూ వక్ఫ్ బిల్లు విషయంలో మైనార్టీలకు చంద్రబాబునాయుడుగారు ద్రోహం చేశారు. ఇప్పుడు వారికి సమాధానం చెప్పలేక టీడీపీ పార్టీ నానా ఇబ్బందులు పడుతున్న సమయంలో డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా షర్మిలను రంగంలోకి దిగారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. విజయవాడ వరదలు అంశం అయినా, తిరుపతి లడ్డూ విషయం అయినా, ఇప్పుడు వక్ఫ్ బిల్లు విషయం అయినా ఇలా చంద్రబాబుగారి ప్రభుత్వం ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా డైవర్ట్ చేయడానికి షర్మిళగారు రావడం, ప్రెస్‌మీట్లు పెట్టడం అన్నది ఒక రివాజుగా మారింది. ాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిల ప్రభుత్వంలో ఉన్నవారిని నిలదీయాలి, ప్రజల తరఫున ప్రజా సమస్యలపై వారిని ప్రశ్నించాలి. కాని దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిపక్షంలో ఉన్నవారిని నిలదీస్తూ ఒక ప్రతిపక్షానికి చెందిన రాష్ట్రశాఖ అధ్యక్షురాలైన షర్మిల రాజకీయాలు చేస్తున్నట్లుంది. రాజకీయాల్లో ఇది వింతగా ఉంది. చంద్రబాబు ఎప్పుడు డైవర్షన్ కావాలనుకుంటే అప్పుడు ఆమె రంగంలోకి దించుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఆమె ఏం చేస్తున్నారన్నదానిపైనే ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.మరి ఆమె చేస్తున్న రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ కోసమా? లేక చంద్రబాబుకోసమా

గత ఎన్నికల్లో ఎన్డీయేను గెలిపించడమే లక్ష్యంగా పనిచేశారు. వారికి సంబంధించిన మాధ్యమాల్లో వారు చెప్పినట్టుగానే మాట్లాడారు. ఆమేరకే నడుచుకున్నారు. ఇక్కడే షర్మిల అసలు ఉద్దేశాలు బయటపడ్డాయి' అని శైలజానాథ్ ధ్వజమెత్తారు.

# రేవంత్ బుల్డోజర్ పాలనపై మౌనం ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

అవమానిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీని ఉద్దేశిస్తూ హరీశ్‌రావు శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. రేవంత్ నాయకత్వంలో రాష్ట్రంలో వికృత పాలన సాగుతోందని ఆరోపించారు. 'పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడేలా చట్టం చేస్తామని మీరు అంటున్నా, రేవంత్‌రెడ్డి మాత్రం బీఆర్ఎస్ నుంచి ఫిరాయింపులను ప్రోత్సహించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరిట బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూలుస్తున్నా, మీరు మౌనంగా ఎందుకు ఉంటున్నారు? రేవంత్ విధ్వంసపూరిత వైఖరితో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జంతుజాలం ఆవాసాన్ని కోల్పోయింది. వర్సిటీ అంశంలో మీ పార్టీ అనుబంధ విభాగం ఎన్ఎస్‌యూఐ సహా అన్ని వర్గాలు రేవంత్ ప్రభుత్వ తీరును ఖండించాయి'అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### ఈ విధ్వంసం మీ అనుమతితోనే సాగుతోందా?

'రోహిత్ వేముల ఆత్మహత్య సమయంలో హెచ్‌సీయూ సందర్శన వచ్చిన మీకు.. బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసు ఎస్కార్ట్‌తో పంపి నిరసన తెలిపే అవకాశం కల్పించింది. ఆపదలో అండగా ఉంటానని హెచ్‌సీయూ విద్యార్థులకు మీరు హామీ ఇచ్చినా.. రేవంత్ దుర్మార్గాలపై మౌనం వహించడం ఆశ్చర్యకరం. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చేంతరవరకు వర్సిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసకాండ కొనసాగించింది. క్రోనీ కాపిటలిజం, అదానీ వ్యాపార విస్తరణపై దేశవ్యాప్తంగా మీరు పోరాటం చేస్తున్నారు.

## అమరావతిలో మెగా గ్లోబల్

# మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



అధికారులకు సూచించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలందేలా చూడాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా సీఎం సమీక్షించారు. రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడం, కొత్తగా మరో 13 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్యుల ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. విజయనగరంలో కొత్తగా 8 డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచాలని, కొవ్వూరు-నిడదవోలు సీహెచ్‌సీలు అప్‌గ్రేడ్ చేయాలని ఆదేశించారు. కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ సర్వే సెంటర్ పురోగతిని సీఎం అడిగి తెలుసుకున్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ఇది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ సర్వే సెంటర్ దోహదపడతుందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయని, టీబీ ఎలిమినేషన్ కింద 82,693 మంది గిరిజనులకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ చేయగా 5,072 మందికి పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని అధికారులు వివరించారు. 10,11,461 మంది గిరిజనులకు స్క్రీనింగ్ చేయగా 1977 మందికి సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్‌గా తేలిందన్నారు. రాష్ట్రంలో 95.60 శాతం జనన, మరణాల నమోదు జరిగిందని, 13,26,621 శిశు ఆధార్‌లు జారీ అయ్యాయని వివరించారు.

3
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శనివారం 5-4-2025



# గుండ్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో మంత్రి కోల్లు పర్యటన

మద్దిపాడు అస్త్రం ప్రతినిధి: ప్రకాశం జిల్లామద్దిపాడు గుండ్లపల్లి ఇండస్ట్రీ ఏరియా లో మంత్రి కొల్లు పర్యటించారు. గ్రానైట్ స్లాబులు బిల్డింగ్ మెటీరియల్ తయారీ యూనిట్లను స్థానిక ఎంఎల్ఏ బిన్ వినయకుమార్ తో కలిసి పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకాశం లో 1500 పైగా గ్రానైట్ ఫ్యాక్టరీ లు ఉన్నాయి అందులో 100 వరకు గుండ్లపల్లి సెజ్ లో ఏర్పాటు చేయడం అవకాశాలకు నిదర్శనం జగన్ ప్రభుత్వం మైనింగ్ కంపెనీలకు వేల కోట్ల పెనాల్టీలు వేసి వాటిని హస్తగతం చేసుకొనేందుకు కుట్రలు చేసారు.గత ప్రభుత్వ హయాంలో తప్పుడు కేసులతో బెదిరింపు లతో మూతపడ్డ యూనిట్లు తెరిపిస్తాము. మైనింగ్ వ్యవస్థను రాష్ట్ర ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు

## యారవ రమాదేవి ఏఎంసీ చైర్మన్ గా నియమితులు అయిన సందర్భంగా సంబరాలు చేసుకున్న అభిమానులు

పామూరు, అస్త్రం ఏప్రిల్ 4: ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీలో ప్రముఖ పాత్ర పోషిస్తూ రాత్రి పగలు కష్టపడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపులో ప్రముఖ పాత్ర వహించినారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి ఎంతో సమయం ధనం వెచ్చించి పార్టీ కోసం కష్టపడ్డందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గుర్తించి యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవికి కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ నా సతీమణి అయిన యారవ రమాదేవికి ఏఎంసి చైర్మన్ రావడానికి కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కి, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ ఎంపీటీసీ నాయకులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, వార్డు సభ్యులు షేక్ సుభాని, పిడుగు శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు మెంట నరసింహ, సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, పాలపర్తి



రమణయ్య, కావేరి రసూల్, ఆర్ ఆర్ రఫీ,అస్ లీం, మొబీనా మౌలాలి, గుత్తి మహేష్, మండ్ల. మల్లికార్జున, చికెన్ నాయబ్ రసూల్, రాచూరి యజ్ఞా, శేషం మోషే,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వలసల గ్రామాల మధ్య బి.టి.రోడ్డుకు ఎమ్మెల్యే బండారు హామీ

కె.కోటపాడు,అస్త్ర ప్రతినిది: వలస గ్రామప్రజల వినతులపట్ల మాడుగులఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని మండలంలోని సూదివలస గ్రామ టీడీపీ యూనిట్ ఇంచార్జి యాళ్ల నాయుడు జేసీబీ నాయుడు చెప్పారు. పాతవలస సీసీ రోడ్లను ప్రారంభంచేయడానికి మా గ్రామం సూది వలస మీదుగా వెళ్ళిన ఎమ్మెల్యేను మాజీ సర్పంచ్ యాళ్ల సింహాచలంనాయుడు, మేమూ మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. సూదివలస- పాతవలస గ్రామాల మధ్య సుమారు కిలోమీటరు బీట(తారు రోడ్డును వేయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై అయన స్పందించి మూడు నెలల్లో రోడ్డు మంజూరు చేరు-స్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే మండలంలో సూదివలస గ్రామానికి తొలి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానని, గ్రామంలో కూరగాయలు పండించే రైతుల్లో 15మందికి రైతుబజారు కార్డులు కావాలని కోరగా మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి హామీ ఇచ్చారని జెసిబి నాయుడు తెలిపారు. వినతుల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు టీడీపీ యూనిట్ ఇంచార్జి జేసీబీ నాయుడు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సబ్బవరపు రాము నాయుడు, నాయకులు జూరెడ్డి రాము, బోలెం బుల్లిదొర, రుద్ర ఈశ్వరరావు ఉన్నారు.



## అర్థమయ్యే రీతిలో బోధించాలి: సబ్ కలెక్టర్



కందుకూరు అస్త్రం న్యూస్: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేపట్టాలని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ సూచించారు. పట్టణంలోని అమలనాధుని వారిపాలెం ప్రాథమిక పాఠశాలను సబ్ కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు చదువు ఎలా సాగుతుందో పరిశీలించారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని, ఉన్నత చదువులు చదివి సమాజ హితానికి దోహదపడాలని విద్యార్థులకు అమె ఉద్బోధించారు. ఈ సందర్భంగా సదరు పాఠశాలలో వివిధ తరగతులు చదువుతున్న 20 మంది విద్యార్థులకు ఆధార్ లేదని ఆమె గుర్తించారు. దానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ అనూషకు సూచనలు చేశారు. పిల్లలకు పుట్టిన తేదీ ధృవపత్రాల సమస్యకు ప్రత్యామ్నాయం చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆమె ఆదేశించారు. పాఠశాల తరగతి గదులను విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట కందుకూరు మండల విద్యాశాఖ అధికారి కె. సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా రాజేశ్వరి



మద్దిపాడు అస్త్రం ప్రతినిధి : మద్దిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన మన్నం ప్రసాదు యొక్క ధర్మపత్ని రాజేశ్వరి టిడిపి అధిష్టానం ఈరోజు విడుదల చేసిన లిస్టులో మద్దిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మన్నం రాజేశ్వరిని నియమించినందుకు చంద్రబాబు నాయుడు కి స్థానిక శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నాయకులు కార్యకర్తలు మన్నెం రాజేశ్వరి ఇంటి వద్దకు చేరి అభినందనలు తెలియజేశారు.

## ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: కొవ్వూరు ఆర్టీసీ డిపో కార్యాలయం నందు ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ జరిగింది.2024-2025 సంవత్సరమునకు శుక్రవారం కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివియన్ కుమార్ ఆధ్వర్యంలో ఉత్తమ డ్రైవర్ గా వైడి రావు, ప్రథమ స్థానం ద్వితీయ స్థానంలో జి ఎస్ రావు, అలాగే కండక్టర్ విభాగం నుండి ఎం విజయ మొదటి స్థానంలో ఎండి రఫివుల్లా ద్వితీయ స్థానంలో నిలిచారు డిపో మేనేజరు సిబ్బంది వీరికి ప్రశంసా పత్రం మరియు నగదు బహుమతితో సత్కరించారు




## కొయ్యూరు ఉరుములు తో కూడిన భారీ వర్షం



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: అల్లూరు జిల్లా కొయ్యూరు మండలంలోని మండల పరిధిలో వాతావరణం విచిత్రంగా మారింది. ఉదయం మంచు మధ్యాహ్నం ఎండ సాయంత్రం ఉరుములు తో కూడిన వర్షం తో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఎండ వేడికి ఇబ్బంది పడుతున్న ప్రజలు, పిల్లలు వృద్ధులు ఒకసారిగా చల్లదనానికి ఉపశమనం పొందారు. జీడి రైతులు ఈ వర్షం వలన పూత పిందె దశలో ఉన్న తోటలకు కొంత ఉపయోగం ఉంటుందని రైతులు చెబుతున్నారు.

## విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి



చంద్రశేఖరపురం, అస్త్రం ఏప్రిల్ 4: చంద్రశేఖరపురం గ్రామానికి చెందిన యానాది కాలనీ సమీపంలోని పాముల వారి కాలనీ సమీపంలోని బన్ బజార్, ఏనుమిట్ట( ఎమ్మార్వో కార్యాలయం వెనుక) విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజా దర్బార్ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యు. వెంకటేశ్వర్లు ఆ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా వినతిపత్రం అందజేశామని అధికారులు స్పందించలేదని ఇప్పటికైనా విద్యుత్ స్తంభాలు వేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు

# ఆర్టీసీ ఆదాయం పెంపునకు కృషి చేయాలి: డిపో మేనేజర్

కనిగిరి : అస్త్రం న్యూస్: ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు సిబ్బంది మరింత కృషి చేయాలని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం అన్నారు. శుక్రవారం కనిగిరి డిపోలో డిపో ఆదాయం పెంచేందుకు వివిధ రూట్లో తిరిగే డ్రైవర్స్, కండక్టర్ లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థతోపాటు తాము విధులు నిర్వహించే బస్సు నాది అనే భావంతో ఉద్యోగులు బాధ్యతలు తీసుకోవాలని తెలిపారు. షాట్ అండ్ లోడ్, హల్ట్ అండ్ గో, అలైట్ ఆన్ రిక్వెస్ట్ అను విధివిధానాలు పాటించి ప్రజాదరణ మరింత పెంచే విధంగా ఉద్యోగులు పనిచేయాలని ఉద్యోగులకు అవగాహన కలిగించారు. అనంతరం కె ఎం పి ఎల్ సాధన కమిటి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎం ఎఫ్ ప్రసాద్, కండక్టర్లు డ్రైవర్లు మెకానిక్స్,తదితర సిబ్బంది పాల్గొన్నారు.



4
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 5-4-2025

## అవార్డు గ్రహీతను సత్కరించిన ఎమ్మెల్యే బండారు

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రం దేవరాపల్లికి చెందిన దళిత ఉద్యమ నాయకుడు కాటపల్లి అప్పారావును మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శుక్రవారం సత్కరించారు. ఉగాది పురస్కార వేడుకల్లో భాగంగా రాష్ట్రస్థాయి అంబేద్కర్ సేవారత్న అవార్డును అందుకున్న సందర్భంగా మండల టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు సమక్షంలో అప్పారావును ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల వినూత్న నిరసన

**నోటితో గడ్డి కరచి ఆందోళన**

**బకాయిలు చెల్లించకపోతే ఎలా బతకాలి**

**పనులు సరే ఫలితం దక్కడం లేదు**



చీడికాడ అస్త్రం ప్రతినిధి: చీడికాడ, మండలంలోని చీడిపల్లి పంచాయతీ లో శుక్రవారం ఉపాధి హామీ కూలీలు బకాయి ఉన్న బిల్లులు చెల్లించాలని నోట్లో గడ్డి పెట్టుకోని వినూత్నమైన రీతిలో అందోళన చేసారు. విరికి మద్దతుగా వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 53 కోట్లు ఉపాధి హామీ భకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు,9 వారాలు నుండి భకాయిలు చెల్లింపులు చేయకపోతే కూలీలు గడ్డి తిని బ్రతకలానా,అంటూ అగ్రహం వ్యక్తం చేశారు. ఎప్రిల్ 1 నాటికి జిల్లా వ్యాప్తంగా సుమారు 53 కోట్లు భకాయిలు ఉన్నాయని, సకాలంలో భకాయిలు చెల్లింపులు చేయని సంభందించిన శాఖ పై కూలీలు కేసులు పెట్టు కోనె అవకాశం చట్టంలో ఉందని, అటువంటప్పుడు కూలీలు ఎందుకు ప్రభుత్వం పై కేసులు పెట్ట కూడదో సమాదానం చేప్పాలని ప్రశ్నించారు? అ పరిస్తితి రాక ముందే తక్షణమే భకాయిలు చేల్లించాలని డిమాండ్ చేసారు,ఈ సంవత్సరం కోత్త పనులుకు గాను 7 రూపాయలు పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోమంటు ప్రభుత్వ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు, మండు టెండలో పని చేస్తున్న కూలిలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయిత స్థితిలో ప్రభుత్వ ఉందన్నారు. గతంలో తట్టా గునపాపం పార మంచి నీళ్ళు ట్రావిలింగ్ సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చే వారని అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచి నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఉపాధి హమి శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులు గా ఉండి కూలీలు కష్టాన్ని అర్దం చేసుకోక పోవడం విచార కరమ న్నారు,ఉపాధి హామీ కి లక్ష కోట్లు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా 62 వేలు కోట్లు కు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు నిత్యవసర ధరలు వీపరీతంగా పెరిగి పోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు కూలి ఎమూలకు సరిపోదన్నారు,9 వారాలు నుండి భకాయిలు నేటికీ చెల్లించక పోవడం కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మేటిరియల్ చార్జీలు వీపరీతంగా పెంచెసి కూలీలు పోట్ట గోడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉపాధి కూలీలు కష్టం పైనే రాష్ట్రం అబివృద్ధి ఉందన్నారు. కూలీలు పనులు చేస్తే కేంద్రం నుండి వచ్చే మేటిరియల్ చార్జిలతో సి సి రోడ్లు పంచాయతీ భవనాలు స్కూల్ ప్రహరీ గోడలు పసువులు సెడ్డులు వంటి అనేక అబివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు, ఉపాధి కూలిలకు పనులు కల్పించడంలో మొదటి స్థానంలో అనకాపల్లి జిల్లా ఉందని జిల్లా కలెక్టరే స్వాయాన ప్రకటీంచారని మరి పనిచేసిన కూలీలకు కూడా బిల్లులు చెల్లింపులో మొదటి స్థానంలో ఉండాలి కాదా!అని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని భకాయిలు చెల్లింపులు చేయని ప్రభుత్వ పై ఎందుకు కేసులు పెట్టకూడదో సమాదానం చేప్పాలని డిమాండ్ చేసారు,ఈకార్యక్రమంలో అదికసంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గోన్నారు.

## జిల్లాలో 309 పాఠశాలల ప్రహరీలకు రూ 21.2 కోట్లు మంజూరు

**సర్వ శిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారావు**



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : అనకాపల్లి జిల్లాలో 309 ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 కు గాను 21.2 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని సర్వ శిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.వి నరసింహారావు తెలిపారు. శుక్రవారం ఆయన దేవరాపల్లి వచ్చినప్పుడు స్థానిక విలేకరులతో మాట్లాడారు. 2018-19లో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ ట్రక్చర్ లో గతంలో మూడు మండలాలు దేవరాపల్లి, గొలుగొండ మండలంలోని ఏ ఎల్ పురం, అచ్చుతాపురం మండలంలో ప్రభుత్వ వసతి భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలోని దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలికల వసతి గృహం నిర్మాణానికి రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు మంజూరయ్యిందన్నారు. ప్రైమ్ మినిస్టర్ రిజిలిస్ ఇన్స్పెక్టర్ లో కెమిస్ట్రీ ల్యాబ్ లు మంజూరయ్యాయన్నారు. ఒక్కొక్క ల్యాబ్ నిర్మాణానికి రూ. 15.58 లక్షలు వ్యయం అవుతుందన్నారు. కస్తూరిబా బాలికల విద్యాలయంలో అదనపు భవనం నిర్మాణానికి జిల్లాలోని 13 బాలికల కళాశాలలో టెండర్లు పిలవడం జరిగిందన్నారు. అదనపు భవనాలు నిర్మాణానికి 160 లక్షలు వ్యయం కాగా ప్రస్తుతం అవి టెండర్లు దశలో ఉన్నాయన్నారు. నాడు నేడు లో రూ. 250 కోట్లతో 604 పాఠశాలలు మధ్యలో ఆగిపోయాయని, గత ప్రభుత్వంలో శాంక్షన్ రూ. 131 వాటితో ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మనబడి మన భవిష్యత్తు (2024-25) లో రూ. 15.68 కోట్లు మంజూరు చేసి దశలవారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ప్రభుత్వం మౌలిక వసతులు మెరుగుపరచడానికి ఎంతో కృషి చేస్తుందన్నారు.

## అధైర్యం పడవద్దు నేనున్నాను

**మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : అనారోగ్యంతొ వైద్య చికిత్స పొందుతున్న చింతపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిల్లో పూర్ణ చంద్రరావు నీ పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే, గిడ్డి ఈశ్వరి శుక్రవారం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్లో పరామర్శించారు, మండల అధ్యక్షులు ఆరోగ్య పరిస్థితి పై వైద్యులను అడిగి తెలుసుకోన్నారు. నాణ్యమైన వైద్యం అందించి వేగంగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు.మండల అధ్యక్షులు వారికీ ఆరోగ్యం బాగోలేదని తెలుసుకొని, చింతపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొయ్యురు మండలం నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు.



## కాశీపురం రైతు బిడ్డ నాయుడుకు డాక్టరేట్



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన ఆదిరెడ్డి అక్కునాయుడు కుమారుడు ఆదిరెడ్డి పరదేశి నాయుడు కి శుక్రవారం చెన్నై లోని భారత్ యూనివర్సిటీ నుంచి పి.హెచ్.డి డాక్టరేట్ డిగ్రీ ను తమిళనాడు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ గోవి చెజియాన్ చేతుల మీదుగా తీసుకున్నారు. ఆదిరెడ్డి పరదేశి నాయుడు గత 18 సంవత్సరాలుగా అనంతపురం లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మైక్రోబయాలజీ అధ్యాపకుడిగా వైద్య విద్యార్థులకు బోధన చేస్తున్నారు. డెంగ్యూ వైరస్ పైన జరిపిన పరిశోధనలకు గాను ఆదిరెడ్డి పరదేశి నాయుడు డాక్టరేట్ డిగ్రీ ను అందుకున్నారు.ఓ పక్క డాక్టర్ లకు మైక్రో బయాలజీ పాఠ్యాంశాలను బోధిస్తూ, మరోవైపు వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దునందుకుగాను, ఎన్నో సేవా కార్యక్రమాలను చేసినందుకుగాను 2019 లో అప్పటి దేశ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా జాతీయ స్థాయి లో మొదటి స్థానం లో ఉత్తమ జాతీయ సేవా పథక అధికారిగా అవార్డును, సిల్వర్ మెడల్ ను, ప్రశంస పత్రాన్ని,70 వేల నగదు బహుమతిని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు.గత సంవత్సరం ఆంధ్ర యూనివర్సిటీ నుంచి ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ మాస్టర్ డిగ్రీ ని కూడా ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత పొందారు. భారతదేశానికి ఉత్తమ వైద్య,నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులను అందించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తెలిపారు.

## దేవరాపల్లిలో ఎమ్మెల్యే బండారు విస్తృత పర్యటన

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శుక్రవారం విస్తృత పర్యటన చేశారు. మండలంలోని ఎన్. గజపతినగరం, దేవరాపల్లి కాశీపురం, నాగయ్యపేట, వీరభద్రపేట గ్రామాలలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, సమస్యల పరిష్కరించడంలోనూ ముందుంటుందని అన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రణాళిక చేస్తున్నామన్నారు. ఈనెల 7న మాడుగులలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మండల కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గోరుపోటు రామ్మూర్తి నాయుడు, కొమర బాబురావు, దొగ్గ దేముడు నాయుడు, చల్లా నానాజీ, బండారు రామారావు, కడిమి నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి తదితరులు



# పనిచేయకపోతే తప్పుకోండి

**సచివాలయం ఉద్యోగులకు హెచ్చరించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



పార్వతీపురం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బలిజిపేట మండలంలోని వంతరాం గ్రామ సచివాలయాన్ని శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సచివాలయంలో 14 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా ఒక్కరు మాత్రమే సచివాలయం ఉద్యోగి విధుల్లో ఉండడంతో ఆయన అక్కడి ఉద్యోగుల పనితీరుపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే ఆయన ఎంపీడీవో నగేష్ తో ఫోన్ లో మాట్లాడి గైర్హాజరుఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. విధులకు హాజరు కాని వారికి మెమోలు ఇవ్వాలని, ఈ విషయం ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని ఆయన ఎంపీడీవోకు తెలిపారు. పనిచేయని ఉద్యోగులను ఇక్కడ నుంచి వేరొక చోటకు పంపించేయాలని, ఇలాంటి ఉద్యోగుల వల్ల ప్రజలకు కీడు ఎక్కువగా జరుగుతుందన్నారు. ఉద్యోగుల హాజరు పట్టి అందుబాటులో లేదని వారం రోజులుగా ఉద్యోగుల హాజరు వివరాలను తనకు సాయంత్రంలోగా తెలియజేయాలని ఆయన ఎంపీడీవోకు ఆదేశించారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 5-4-2025



# జిల్లా ఆర్మీ రిజర్వ్ ప్రధాన కార్యాలయాన్ని తనిఖీ చేసిన డి ఐ జి

### పలు సూచనలు అందించిన డిఐజి గోపీనాథ్ జెట్టి

విశాఖపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి, కైలాసగిరిలోని ఆర్మ్డ్ రిజర్వ్ (ఏ ఆర్) ప్రధాన కార్యాలయాన్ని వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించారు.డీఐజీని జిల్లా ఎస్పీతుహిన్ సిన్హా, అదనపు ఎస్పీఎం. దేవ ప్రసాద్, డీఎస్పీ పి.నాగేశ్వరరావు పూల మొక్కలను అందించి ఆహ్వానించారు. అనంతరం, కైలాసగిరి పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన పరేడ్‌లో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మన్మధరావు ఆధ్వర్యంలో జరిగిన సెరిమోనియల్ పరేడ్, స్క్వాడ్రిల్, ఆర్మ్డ్ డ్రిల్ కార్యక్రమాలను వీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ వార్షిక తనిఖీల్లో ఆయుధాగారం, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం, డాగ్ స్క్వాడ్, విఐపి



సెక్యూరిటీ, వెల్ఫేర్ విభాగాల రికార్డులను సమీక్షించారు. నార్కోటిక్స్ జాగిలం బన్నీ మత్తు పదార్థాలు కనిపెట్టినందుకు గాను రేంజ్ డీఐజీ జాగిలం బన్నీ మరియు వారి హ్యాండ్లర్ కు రివార్డు ప్రకటించారు. ఆయుధాల నిర్వహణ, వాహనాల పనితీరు, శిక్షణా ప్రమాణాలు, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర తనిఖీ నిర్వహించిన డీఐజీ గోపినాథ్ జట్టి, భద్రతా ప్రమాణాలను మరింత




మెరుగుపరిచేందుకు పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో పాటు అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు,మన్మధరావు, రమణమూర్తి, సంజీవరావు, ఆర్.ఎస్.ఐ ఆదినారాయణ, అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ

అరకులోయ అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : అరకు వేలి మండలం ఎండపల్లి వలస నవజీవన్ ట్రస్ట్ అనాథ ఆశ్రమం, లో ఉండి చదువుకుంటున్న పిల్లలకు ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ అనుముల వంశీ కృష్ణ , (హై కోర్ట్ అడ్వకేట్, ఆంధ్రప్రదేశ్. మరియు సామజిక సేవా కర్త),వార్డ్ సచివాలయం, విధ్యుత్ లైన్ మెన్, ఇన్స్పెక్టర్, అనుముల రవి (గుంటూరు)ల ఆర్థిక సహాయం తో నవజీవన్ ట్రస్ట్ ఆశ్రమం 150. మంది విద్యార్థి విద్యార్ధునులకు బట్టలు పంపిణి కార్యక్రమం, నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్య అతిధిగా హాజరైన అరకువేలీ సర్కిల్ ఇన్స్ పెక్టర్ హిమగిరి, సబ్ ఇన్స్ పెక్టర్, గోపాల్ రావు చేతులు మీదుగా బట్టలు పంపిణి చేశారు.ఇంటెగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పూజారి రామనాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు, జేఏసీ మండల కన్వీనర్, సమర్థి గోపాల్ రావు, కార్యదర్శి కిల్లో రామచందర్, టీడీపి పార్టీ మాజీ సర్పంచ్ లోక్కోయి మహాదేవ్ ,పద్మ పురం పంచాయతీ, జేఏసీ, మండల్ కో కన్వీనర్ కిల్లో ఆనంద్. వంతల కామేశ్వరావు. సాగర బాబురావు. నవజీవన్ ట్రస్ట్ నుండి బోయి జలంధర్ . బోయి ప్రసాద్ పాల్గొన్నారు.

## వేడుకగా సీతారాములోరి పెళ్లి రాట



చోడవరం అస్త్రం ప్రతినిధి : ఈ నెల 6న శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని, సప్తమి శుక్రవారం మైచర్లపాలెం, దామునాపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో వేడుకగా పెళ్లిరాట వేశారు. సాక్షాత్ శ్రీ మహావిష్ణు స్వరూపమైన శ్రీరామచంద్రుని, సీత మహాతల్లిని ముత్తయిదువలు పెండ్లికి సిద్ధం చేసి, వేకువజాము నుండి వేదమంత్రాలు నడుమ మంగళ స్నానాలు చేయించారు. జగద్రక్షకుడుగా మూర్తిభవించిన తేజో రూపంతో శ్రీరామచంద్రుని పెండ్లి కుమారుడు గా, మహాలక్ష్మి అంశ సీతమహాతల్లి ని పెండ్లి కుమార్తెగా సిద్ధం చేశారు. గతేడాది పునర్నిర్మి0చుకున్న శ్రీ సీతా రామాలయంలో తొలి ఏడాది కల్యాణం జరుపు కుంటున్నట్లు మైచర్లపాలెం గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు బూరె మణిక్యం, బలిరెడ్డి నాగేశ్వరరావు, బలిరెడ్డి సత్యారావు, ఆశం శ్రీనువాస రావు, పాతాళం వెంకట రమణ (కాసుబాబు), పాతాళం కామరాజు, కె. శ్రీను, నానుబిల్లి అర్జున నరసింగరావు (చిన్నాయుడు), మైచర్ల శంకర్, కోన కనకారావు, వేపాడ అచ్చి0నాయుడు, ధర్మిశెట్టి కనకమ్మ, పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సిద్ధాంతి వేద పండితులు విశాలాంధ్ర సతీష్ పాల్గొని పూజలు నిర్వహించారు.

## ప్రైవేట్ పాఠశాలలు 'సెలవులను పక్కాగా అమలు చేయాలి': గోండు సీతారాం



అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అనకాపల్లి జిల్లాలో ఒంటి పూట సెలవులను ప్రైవేట్ విద్యాసంస్థలు పక్కాగా అమలు చేయాలని ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి జిల్లాలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో 9,10వ తరగతి విద్యార్థులకు రెండు పూటలు తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కొన్ని పాఠశాలలు ప్రైవేట్ క్లాసులంటూ విద్యార్థులను పాఠశాలలో ఉంచుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలన్నీ ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పక పాటించాలని,పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పొంచి ఉన్న ప్రమాదం స్పందించిన యంత్రాంగం

### ప్రమాదాల బారిన ప్రజలు?.. స్పందించిన సిపిఎం నేతలు!



చోడవరం అస్త్రం ప్రతినిధి: ప్రమాదం పొంచి ఉండి తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారుల స్పందించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఈ సమస్యపై పలుమార్లు ప్రజా సంఘాలు ఆందోళన చేసిన సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో సిపిఎం నేతలు స్పందించారు. సమస్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి చోడవరం-అనకాపల్లి రోడ్డులో గూనూరు కళ్ళల మదుం దగ్గర ఉన్న కల్వర్ట్ కు రక్షణ గోడ లేక అనేక ప్రమాదాలకు నిలయంగా మారిన సంగతి అందరికీ తెలిసిందే. ఇక్కడ హెచ్చరిక బోర్డులను సైతం పెట్టక , ఒక వైపు పూర్తికా రక్షణ గోడలేక, ఒకవైపు ఉన్న రక్షణ చిన్నపాటి గోడ కనిపించక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై అధికారులకు తెలిపిన స్పందించకపోవడంతో శుక్రవారం సీపీఎం పార్టీ నాయకులు వి వి శ్రీనివాసరావు, నాగిరెడ్డి సత్యనారాయణ రక్షణ గోడకు తెలుపు సున్నం వేసి నిరసన తెలియజేశారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఇటీవలే ఇదే రోడ్డులో వెంకన్న పాలెం వద్ద రక్షణ గోడ లేని కల్వర్టు వద్ద ప్రమాదం జరిగి కాలువలో బైకర్లు పడి ఒక చిన్నారి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. తరచు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంకన్నపాలెం గోవింద్ మాస్టరు 4 ఏళ్లుగా హెచ్చరిక బోర్డులు పెట్టి తన బాధ్యత ను సేవ భావంతో నిర్విహిస్తున్నారు.ఈమాత్రం చిన్న పని కూడా చేయలేని స్థితిలో ప్రభుత్వం, అధికార్లు ఉండడం అన్యాయం అని సీపీఎం నాయకులన్నారు. సంక్రాంతి కే శిథిలమైన రోడ్లన్నీ బాగుచేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం చోడవరం రోడ్డు ఇంత అద్వాన్నంగా వున్నా, కల్వర్టుల గోడలు లేకపోయినా, కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టకుండా అత్యంత నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని లేనట్లయితే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## కనీస వసతులు లేమిలో ఉపాధి హామీ పనులు

### నీడ, నీరు లేక మండే ఎండల్లోనే పనులు.

### లబో దిబో మంటున్న ఉపాధి కార్మికులు.

చోడవరం అస్త్రం ప్రతినిధి : ఉపాధి హామీ పనుల్లో కనీస వసతులు లేకపోవడంతో కూలీలు మండుటెండలో పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో నర్సయ్యపేట పాషా బంధ చెరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. వారికి సరైన వసతులు కల్పించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ప్రభుత్వం పారగున్నపం,నీడకు టెంట్, తాగడానికి మంచి నీళ్ల సదుపాయము కల్పించేవారని ఇప్పుడు సదుపాయాలు కరువయ్యా అన్నారు. ప్రమాదం జరిగితే ప్రధమ చికిత్స చేసేందుకు సైతం ఫస్ట్ ఎయిడ్ కిట్ కూడా పెట్టడం లేదని అధికారులు ఎప్పటికైనా స్పందించి ఉపాధి కూలీలకు మాలిక సదుపాయాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.




## ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలి

### ఎంపీడీవో హేమ సుందర్ రావు

చీడికాడ అస్త్రం ప్రతినిధి : ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని చీడికాడ మండల ప్రజాప్రషద్ అభివృద్ధి అధికారి వి హేమ సుందర్రావు అన్నారు. మండలంలోని తిరువూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం కావడంతో వేగంగా వచ్చి పనులు చేసుకోవాలని వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఏపీవో గంగు నాయుడు మాట్లాడుతూ చీడికాడ మండలంలో 2024- 2025. సంవత్సరంలో 8292 కుటుంబాలకు గాను 13531 వేతనదారులకు పని కల్పించడంజరిగిందని. మండల మొత్తం మీద 521991 పనిదినాలు పూర్తిచేయడం జరిగిందని వేతనాల రూపంలో 14 కోట్లు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని. 100 రోజులు 1339 కుటుంబాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. 2025 -2026 సంవత్సరం నాటికి 5,30,000 పని దినాలు లక్ష్యంగా కేటాయించామన్నారు.ఉపాధి పథకం పనిలో భాగంగాప్రతి రైతు పొలాల్లో ఫారం పాండు. హార్టికల్చర్ లో భాగంగా ట్రించులు తవ్వడం చెరువుల అభివృద్ధి చేయడం, కాలువ తవ్వించడం, మట్టి రోడ్లు వేయించడం జరుగుతుందని. ప్రతి పంచాయతీలో పశువులకు మంచినీటి తొట్లు నిర్మాణాలు చేయడం . ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణాలు పశువుల షెడ్లు నిర్మాణాలు సిసి రోడ్ అమృత్ సరోవర్ ట్యాంకులు నిర్మాణాలు . అర్టికల్చర్ లో భాగంగా




20 రకాలు పండ్ల తోటలు వేయించడం జరుగుతుందన్నారు. కొబ్బరి, మామిడి, జీడి మామిడి, డ్రాగన్ ఫ్రూట్ ఇవ్వడం జరుగుతుందని, చెరువు గట్లపై కొబ్బరిమొక్కలు నాటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి హేమ సుందర్ రావు,అదనపు ప్రోగ్రాం అధికారి అల్లు గంగ నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ ఎర్రి నాయుడు,మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## నేడు శీలంవారిపల్లి లో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం

చంద్రశేఖరపురం, అస్త్రం , ఏప్రిల్ 4: చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో 40వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామనవమి వేడుకలను శ్రీ కోదండరామస్వామి దేవస్థానం లో నిర్వహించుచున్నామని అలాగే శ్రీ శ్రీశ్రీ అంకాలమ్మ పోలేరమ్మ గ్రామ దేవతల ఉత్సవ కార్యక్రమంలను నిర్వహించనున్నట్లు శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన కమిటీ నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5న అంకురార్పణ, సుప్రభాత సేవ, నాదస్వర కచేరి, ఏప్రిల్ 6 న సుప్రభాత సేవ, నాదస్వర కచేరి, ఉదయం 8 గంటలకు పిడుగు బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో అల్పాహార విందు మరియు మధ్యాహ్నం అత్యంత వైభవంగా శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవము అనంతరం కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, రాత్రి 8 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణస్వామి వారి గ్రామోత్సవం మరియు గ్రామోత్సవంలో భాగంగా కొట్టే నారాయణ బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో కోలాటం కార్యక్రమం, ఏప్రిల్ 7న సుప్రభాతం, స్వామి వార్ల వసంత గ్రామోత్సవం అనంతరం వనభోజనాలు, సాయంత్రం లంకా దహనం, రాత్రి 7 గంటలకు స్వామివారి పట్టాభిషేకం అనంతరం కె. వి. నర్సయ్య లక్ష్మమ్మ ప్లస్ జూనియర్ కాలేజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి రావు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హైదరాబాద్ డాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి భరతనాట్య కార్యక్రమం. ఏప్రిల్ 8న అంకాలమ్మ పోలేరమ్మ గ్రామ దేవతల పూజలు, రాత్రి 7 గంటలకు అంకాలమ్మ పోలేరమ్మ గ్రామ దేవతల గ్రామోత్సవం, ఏప్రిల్ 9న గ్రామదేవతల నైవేద్యం (పొంగళ్ళు) మొక్కుబడులు సమర్పణ కార్యక్రమంలు నిర్వహించుచున్నామని తెలిపారు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోదండ సీత రామస్వామి వార్లను మరియు శ్రీ అంకాలమ్మ పోలేరమ్మ గ్రామ దేవతలను దర్శించుకుని పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించగలరని దేవస్థానం నిర్వా హకులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం ఎమ్మెల్యే ఉగ్ర



చంద్రశేఖరపురం, అస్త్రం, ఏప్రిల్ 4 ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం నాడు చంద్రశేఖరపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలియజేశారు ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై మొత్తం 94 అర్జీలు వచ్చాయి అందులో రెవిన్యూ సమస్యలపై 82 అర్జీలు ఇతర ఇతర సమస్యలపై 12 అర్జీలు వచ్చాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ప్రభుత్వము ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు కానీ చంద్రశేఖరపురం మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, భూమి లోని ఒకే సర్వే నెంబర్లు జాయింట్ ఎల్పీ నెంబర్లు, పొలం హద్దులు, ఆన్లైన్ మొదలగు సమస్యలు అధికంగా ఉన్నాయని అన్నారు. కుటుంబాలలో కొన్ని సమస్యల వల్ల వారి మధ్య భాగ పంపకాలు జరుగుతాయని వారి పొలమును వారికి ఆన్లైన్ చేయుటకు రెవెన్యూ అధికారులు ఎందుకు ఇబ్బంది పడుతున్నారో అర్థం కావటం లేదని అన్నారు మీరు ఇలాగే చేస్తే తరువాత ఇబ్బంది పడతారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం 250 మంది నా దగ్గరకు వస్తే రికార్డులు తీసుకొని సెక్రెటరీ కి వెళ్లి ఒకే రోజు 115 మందికి చెక్కులు ఇప్పించడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హత ఉన్న ప్రతి రైతు భూమి సమస్యను పరిష్కరించాలని, మీరు పరిష్కరించని ఎడల నేనే వచ్చి ప్రజా సమస్యల పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఎన్ని రోజులలో పరిష్కరిస్తారో తెలియజేయాలని అన్నారు సమస్య పరిష్కారం కానీ ఎడల ప్రజల నుండి నాకు కంప్లేటు రాకుండా చూసుకోవాలని అన్నారు . ఏ కారణం చేత సమస్యను పరిష్కరించలేకపోయామనే విషయాన్ని మరలా జరుగు ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలియపరచాలని రెవెన్యూ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డి ఎల్ డి వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, రెవిన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## కొత్త సినిమా ప్రకటించిన నిహారిక..

నిర్మాతగా ప్రేక్షకులకు విభిన్నమైన కథలను అందించాలనుకుంటున్నారు నటి నిహారిక (Niharika). పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ వేదికగా ఆమె ఇప్పటికే 'కమిటీ కుర్రోళ్ళు' (committee kurrollu) చిత్రాన్ని నిర్మించారు. నిర్మాతగా తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా తన బ్యానర్‌లో రూపొందనున్న కొత్త సినిమా విశేషాలు పంచుకున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రెండో ప్రాజెక్ట్‌గా ఇది సిద్ధం కానుంది. సంగీత్ శోభన్ హీరోగా ఈ సినిమా రూపొందనుంది. మానసా శర్మ దర్శకత్వం వహించనున్నారు. త్వరలో ఈ సినిమా షూట్ మొదలు కానుంది. ఇదే ఏడాదిలో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ ఫొటో షేర్ చేసింది. మరోవైపు, సంగీత్ హీరోగా నిహారిక నిర్మిస్తోన్న రెండో ప్రాజెక్ట్ ఇది. గతంలో వీరిద్దరి కాంబోలో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' అనే వెబ్ సిరీస్ తెరకెక్కింది. మధ్య తరగతి కుటుంబం నేపథ్యంలో రూపొందిన ఈ సిరీస్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.



## పెళ్లి వార్తలపై యాంకర్ ప్రదీప్ క్లారిటీ

హైదరాబాద్: బుల్లితెర వేదికగా ప్రసారమయ్యే ఎన్నో కార్యక్రమాలకు హోస్ట్‌గా వ్యవహరించి తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు ప్రదీప్ మాచిరాజు (Pradeep Machiraju). ఆయన పెళ్లి గురించి గత కొన్ని రోజులుగా నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఓ ప్రజాప్రతినిధితో ఆయన పెళ్లి జరగనుందని ఇటీవల వార్తలు వచ్చాయి. ఆయా కథనాలను ఉద్దేశించి తాజాగా ప్రదీప్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సమయం వచ్చినప్పుడు తాను పెళ్లి చేసుకుంటానని అన్నారు. ''పెళ్లికి సంబంధించి ఏమీ ప్లాన్ చేయలేదు. జీవితంలో సెటిల్ కావాలనుకున్నా. నాకంటూ కొన్ని డ్రీమ్స్, టార్గెట్స్ ఉన్నాయి. ముందు వాటిని సాధించాలని నిర్ణయించుకున్నా. అవి కాస్త ఆలస్యం కావడంతో మిగిలిన విషయలు కూడా కాస్త టైమ్ పడుతూ వచ్చాయి. కాకపోతే, అవన్నీ సరైన సమయానికే పూర్తి అవుతాయని నమ్ముతున్నా'' అని ప్రదీప్ తెలిపారు. అనంతరం రాజకీయ నాయకురాలితో తన పెళ్లి అంటూ జరిగిన ప్రచారంపై మాట్లాడుతూ.. ''ఆ వార్తలు నేనూ విన్నా. అంతకుముందు రియల్ ఎస్టేట్ కుటుంబానికి చెందిన అమ్మాయితో పెళ్లి అన్నారు. త్వరలో క్రికెటర్‌తో పెళ్లి అంటారేమో. అవన్నీ సరదా ప్రచారాలు మాత్రమే'' అని బదులిచ్చారు.

## 'స్పిరిట్'లో యాక్ట్ చేస్తున్నారా..?: రాంగోపాల్ వర్మ సమాధానమిదే

ప్రభాస్ (Prabhas) హీరోగా సందీప్ రెడ్డి వంగా (Sandeep Reddy Vanga) దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం 'స్పిరిట్' (Spirit). ఈ చిత్రానికి సంబంధించి ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ (Ram Gopal Varma) నటించనున్నారంటూ గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై తాజాగా ఆర్జీవీ స్పందించారు. అందులో ఎలాంటి నిజం లేదని చెప్పారు.
''ఆయా కథనాల్లో నిజం లేదు. ఈ విషయం గురించి సందీప్ ఇప్పటివరకూ నాతో ఎప్పుడూ మాట్లాడలేదు. ఆ ప్రాజెక్ట్‌కి సంబంధించిన విషయాలు కూడా నాకు పెద్దగా తెలియవు. అశ్వనీదత్, ప్రభాస్‌తోపాటు 'కల్కి' టీమ్‌లో చాలామంది నాకు తెలిసినవారే. వాళ్ల కోసమే ఆ సినిమాలో అతిథి పాత్రలో నటించా. సరదాగా అనిపించింది. ప్రేక్షకులు కూడా నా నుంచి అలాంటిది ఊహించలేదు. దాంతో వాళ్లందరూ సర్‌ప్రైజ్ ఫీలయ్యారు. నా పాత్ర వారికి నచ్చింది'' అని వివరించారు.

